# ★ వక్రవిధి ★

టి. శ్రీనివాస్

కొందరు పూర్వజన్మలో ఏం పాపము చేసుకుని జన్మిస్తారో అడుగడుగునా వారిపట్ల విధి వక్రిస్తూనే వుంటుంది. దురదృష్టము వెన్నాడుతూనే వుంటుంది జీవితములో దుఃఖము తప్ప సుఖము వుండదు. చివరకు ఎవరిని చూచుకుని జీవితము సాగిస్తున్నామో వారుకూడ దూరమయిపోతారు. ఐనా జీవించక తప్పదు. ఏదో ఒక ఆశరేఖ పొడసూపకపోతుందా?

పద్మా నర్సింగ్ హోమ్. వార్డు నెం 19. నిశబ్ద వాతావరణం! బెడ్ మీద ఒక స్త్రీ స్పృహ లేకుండా పడి ఉంది. డాక్టర్ పురుషోత్తం చేతి గడియారం వైపు ఆమె వైపు తదేకంగా చూస్తున్నాడు. ఆపరేషన్ చేయడం పూర్తయింది. గాని ఆమెకింకా స్పృహ రాలేదు. అతను ఆమె ముఖంలోకి తీక్షణంగా చూస్తున్నాడు. అతని భార్య పద్మ ఇలాగే గతించింది. అప్పటికి తను డాక్టరు కాదు. డాక్టర్ పద్మ ప్రాణాలు రక్షించలేక పోయాడు. కాని తను ఈ నాడు కేసు సక్సెస్‌ఫుల్ చేశాడు. యీ నాడు తను డాక్టర్! పద్మ జీవించి వుంటే ఎంత సంతోషించేదో! ఆ అదృష్టానికి నోచుకోలేదు తను. భగవంతుడు అన్నీ ఇచ్చాడు. ప్రాణ సమానంగా ప్రేమించే పద్మను దూరం చేశాడు అదే కొరత! అదొక తీరని బాధ! ఎన్నాళ్ళు అనుభవించాలో......

పద్మ లాంటి స్త్రీ దొరకదు. దొరకవచ్చు. కాని ప్రస్తుతం పద్మను చూడలేదు ఆమెతో సుఖించలేదు. అందుకే మరొక వివాహం చేసుకోలేదు. వివాహం అంటూ చేసుకొని ఉంటే, ఈ కాస్త మనశ్శాంతి కూడా ఉండేది కాదేమో! తను ఇప్పుడు డాక్టర్! డాక్టర్ హోదాలో ఉన్నాడు! వివాహం చేసుకోదలిస్తే వేలకు వేలు కట్నాలు గుమ్మరించి పిల్లను యివ్వగలరు. తనకు కట్నాలు అక్కర్లేదు పద్మ కావాలి. తనూ వేలకు వేలు గుమ్మరించగలడు. పద్మను ఎవరైనా చూపగలరా? లేదు. మానవుడు ఈనాడు ఎన్నో సృష్టించగలుగుతున్నాడు. ఆకాశానికి నిచ్చెనలు కట్టగలుగుతున్నాడు. ఏం లాభం! ఎన్ని కని పెట్టగలిగినా తన ప్రాణాన్ని కాపాడుకోలేడు. పద్మ ఎక్కడ దొరుకుతుంది? ఆడుకొనే ఆట వస్తువా దొరకటానికి ... పద్మ తీరని అన్యాయం చేసింది. ఆమెను మరువ లేడు. తన హృదయంలో చెరగని ముద్రను వేసిన పద్మను ఈనాడు మరువలేడు. ఏ నాడు ఈ జీవితం చాలిస్తాడో ఆనాడే పద్మ తన హృదయంలో నుండి వైదొలగేది. పద్మ తనకు కావాలి! పద్మకు తను అక్కర్లేదు. ఆమె ఈలోకంలో లేదుగా... లేకపోవచ్చు కాని ఆ లోకంలో నైనా కాచుకు కూర్చుని ఉంటుంది. జన్మ జన్మలా ఎడబాటు ఉండదు మాకు నేను వెళ్లాలి. వెళ్లాలనుకుంటాను. కాని డాక్టర్ అనే ఈ పాత్ర వెళ్లనివ్వటం లేదు.

అందుకే...

పద్మను ప్రస్తుతానికి మరచి పోవాలి. ఎలా మరచి పోగలడు? తనతో పాటు కష్ట సుఖాలను పంచుకుంది. తను లేనిదే ఆమె లేదు. ఆమె లేనిదే తనూ లేడు. తల్లితండ్రుల ప్రేమను విడనాడి తన ఆనాడు లేచివచ్చింది. నా ప్రాణం సుఖం సౌఖ్యం అన్న ఆమెను ఎలా మర్చిపోగలడు? మరువలేడు. మరచి పోవాలి. మరువాలనుకున్నదే మరీ కలవర పెట్టుంది. మరొకటయితే మరచి పోగలడేమో గాని పద్మను మాత్రం మరువ డు

హాస్పిటల్‌లో రోగుల మధ్య మరచిపోవాలని ప్రయత్నించి విఫలుడయ్యాడు. ఆపరేషన్ థియేటర్‌లో ఎదురౌతున్న కేసు అలాటిదే. తను ఏకాకి? ఎవ్వరూ లేరు

అబ్బా! ఊ... అని మూలిగిందామె.

డాక్టర్ పురుషోత్తం ఈ లోకానికి వచ్చాడు. కేసు విజయవంత మయింది. యింత వరకు చేసిట్టిన కేసులేవి అపజయం పొందలేదు అతనికి నమ్మకం ఉంది. అపజయం ఉండదని.

"నర్స్! పిలిచాడు.

"డాక్టర్ ...!"

బి, కేర్‌ఫుల్! "నేను ఆఫీసు రూంలో ఉంటాను. ఏదైనా జరిగితే వెంటనే పిలవండి. రెండు అడుగులు ముందుకు వేశాడు. వెనక్కు మరలాడు.

"నర్స్ ! ఒక వేళ ఇంటికి వెడతానేమో! ఫోను చేయండి. వెంటనే వస్తాను"

"అలాగే డాక్టర్!

ముందుకు కదిలాడు. ఆఫీసు రూం వద్ద చేతులు కట్టుకు నుంచున్నాడు. ఆఫీసు రూం లో అడుగు పెట్టున్న డాక్టర్ పురుషోత్తంను అతను చూశాడు.

"అయ్యా !" అన్నాడు.

"ఏమిటి?" అన్నట్లు అతని ముఖం లోకి చూశాడు.

"మీరు ఆపరేషన్ చేసింది నా భార్యకే"

"ఓ......అలాగా...!"

"పుణ్యం కట్టుకోండయ్యా......"

"చెప్పు!"

"నేను చాలా బీదవాడ్ని. రిక్షా తొక్కుతున్నాను. మీరు అడిగినంత ఫీజు యివ్వలేను. నేనొక మాట చెప్తాను!"

"ఊహు...ఫీజు యివ్వలేనివాడివి నాతో ఏం మాట్లాడతావ్!" అన్నాడు కఠినంగా.

(తరువాయి 18 వ పేజీ)

## ★ వక్ర విధి ★

(7 వ పేజీ తరువాయి)

అతను దిమ్మెర పోయాడు. కనుల వెంట అశ్రువులు రాలాయి

"ఏడుస్తున్నావా! ఛీ...తప్పు కదూ? ఊ చెప్పు నీవు చెప్పదల్చుకున్నదేదో ...అంటూ ముందుకు నడిచాడు. డాక్టర్‌ని అనుసరించాడు అతను. కారుని సమీపించి కారుని సమీపించి, డోరు తెరచి "కూర్చో" అన్నాడు.

"నా భార్య!"

"భార్య! ఆఁ! కులాసాగానే ఉన్నారు. వెంటనే వచ్చేద్దాం! ఆ... అతను తల గోక్కుంటూ నుంచున్నాడు

. ఎక్స్‌బ్రదర్! ఫర్వాలేదు, అన్నాడు డాక్టర్ పురుషోత్తం. ముందుసీటులో కూర్చున్నాడు. డాక్టర్ డోరువేసివచ్చి స్టీరింగ్ ముందు కూర్చున్నాడు. కారు కదిలింది...!

"నీపేరేమిటి? ప్రశ్నించాడు డాక్టర్.

"రామం?"

ఊఁ...యికచెప్పు.

"నేను ఒకప్పుడు బాగా బ్రతికినవాడ్నే మాది తాడికొండ, మాయింటికెదురు యిల్లు ఈ అమ్మాయిగారిది. వీళ్ళ అక్కయ్య ఎవరితోనో లేచిపోయిందట. ఆవిషయం నాకు తెలిసినా నేనంతగా పట్టించుకోలేదు. వయసు వచ్చినా వివాహం చేయకుంటే ఏంచేస్తారుమరి. అదిగాక ప్రేమించి ఉంటుంది. ప్రేమించిన ప్రియుడ్ని పెళ్లిఆడటానికి పెద్దలు అంగీకరించరుగా? అందుకే పెళ్ళిపోయి ఉంటుంది" క్షణమాగాడు.

"రేపునాగతి అంతేగా! నేను ఈమెను ప్రేమించాను నన్ను ఆమె ప్రేమించింది పెళ్లి చేసుకోవటానికి పెద్దలు అంగీకరించరు అందుకేగా ఆమె వెళ్లిపోయింది! మా గతి అంతేగా అని వచ్చేసాం! వస్తూ తెచ్చినడబ్బు, నగలతో కొన్నాళ్లు సుఖంగానే గడచింది. చూడదలచుకున్న ఊళ్లు చూస్తూ, అనుభవించదలచుకున్నవి అనుభవిస్తూ గడిపాము. తింటూ కూర్చుంటే కొండలైనా కరిగిపోతాయి మాదగ్గరఉన్నవి కాస్త అయిపోయాయి. ఉద్యోగం కోసం తిరిగాను. దొరకలేదు. తిరిగి, తిరిగి వేసారిపోయా చివరకు ఒకకంపెనీలో ఉద్యోగం దొరికింది. నా గోడంతావిన్న తరువాత సరేనన్నాడు. సతీసమేతంగా సాయంత్రం యింటికి రమ్మన్నాడు. అతనిదే కంపెనీ! అతను చెప్పినట్లువినాలి. ఎందుకు రమ్మన్నాడో...!

సాయంత్రం వెళ్లాం! మాయిరువురిని ఎగాదిగా చూసాడు. నాకేం అర్థం కాలేదు.

"రామం! నీవు ఎక్కడో అద్దెకు ఉండటం దేనికి? మనయింటివెనుక తోటలో పెంకుటిల్లు ఖాళీగాఉంది. మీరు అక్కడే ఉండొచ్చు. నాకూ సంతోషంగా ఉంటుంది.

"ఎందుకులెండి!" అన్నాను పైకి

"నాకు బీదవారంటే చాలా జాలి వేసే ఉద్దేశంతో కాదు. కావన్నా నీవు ఉద్యోగం కూడాలేదు.

. గత్యంతరం లేకపోయింది ఆ యింట్లో చేరాం. కొన్నాళ్లు గడచిపోయింది. ఒకరోజు....

"నేను వచ్చేసరికి, మాయింట్లోనుండి అతను తోటలోకివెళ్లాడు నాకు ఆశ్చర్యం, అనుమానంవేసింది ఎందుకువచ్చాడు.

యింటికి రావనీ అవసరంఏమిటి? ఏదైనా పనుంటే యింటికి పిలిపించవచ్చుగా! ఒకవేళ నాభార్య...ఛి ఎన్నటికీచేయదు. తన కానమ్మకంఉంది మరెందుకు వచ్చినట్లో! లోపలకు అడుగువేసాను. టేబుల్‌పైన చీరెలు జాకెట్టుగుడ్డలు, అనేకూ రెండుజతల బట్టలున్నాయి.

"శశీ, ఎక్కడివి యివి?

'మీ కామందుగారు యిచ్చివెళ్లారు.'

'ఎందుకిచ్చాడు, తనమీద దయ!' అవును

దయలేకుంటే పిలచి తన యిల్లు ఎందుకిస్తాడు? తమకు బట్టలు ఎందుకుపెట్టాడు. ఆయన ఆదరణ పొందగలిగిన నష్టమేమి యిక లోటేమిటి? సుఖంగా జీవించవచ్చు. సంతోషించాను.

మరునాడు... పని తొందరగా కావటం వల్ల పెందరాళే వచ్చాను నేను వచ్చేసరికి అతను మాయింట్లో ఉన్నాడు. నాభార్యతో మాట్లాడుతున్నాడు ఏదో అడుగుతున్నాడు ఏమో చెప్తుంది. నన్ను చూచి సంభాషణ ఆగిపోయింది.

"అప్పుడే వచ్చావా?" అన్నాడు.

"పని అయిపోయిందండి! వచ్చేశాను అన్నాను

"సరే! కాసేపు బయటనుంచో...

అన్నాడు నాకు కోపంవచ్చింది! అంటే అర్థంయేమిటి?

'నీకేచెప్తుంది...!'

'ఎందుకు?' గద్దించాను,

'ఎందుకయితే నీకెందుకు! వెళ్లమన్నాను వెళ్లు.'

"వెళ్లను- అన్నాను నిశ్చితుడ్నై,

"అయితేన ఉద్యోగం డిస్‌మిస్ చేస్తాను.

"ఊహు...అంతకన్నా నీవేం చేయలేవు పెద్దమనిషివి. ధనానా పెద్దమనిషివి." చెప్పేది శ్రీరంగనీతులు దూరేది దొమ్మర గుడిసెలు నీ అధికారం అక్కడ యిక్కడ కాదు.

'యిది నాయిల్లు!'

"కావచ్చు! కాని యిప్పుడు కాదు. మేం వెళ్లిన తరువాత"

"యిందుకు బైటకు వెళ్లావా? వెళ్లనా?

"వెళ్లను! ఎందుకో సమాధానము చెప్పు!

"నీభార్యతో ..

"ఛీ...మూర్ఖుడా! అతని మాటమధ్యలోనే తెంచివేసాను.

"ఒరేయ్! మాటలు మర్యాదగా రానీ. ఉద్యోగం నిన్నుచూచికాదు యిచ్చింది.

నీ భార్యను చూచి... యిక్కడ ఉండమన్నది నీమీద దయతలచి కాదు. నీభార్య అందం చూచి...నేచెప్పినట్లు విన్నావా నాకంపెనీలో అధికారపదవి వస్తుంది.

నాకళ్లు ఎర్రబడ్డాయి. కోపం ప్రళయతాండవం చేసింది. నాలో రగిలింది పగ. "యిందుకా చేరదీసింది! నీచుడా...మర్యాదయిచ్చి పుచ్చుకోవటం చేతగాని నీకు... మర్యాదయివ్వాలా? డబ్బుకు పేదైనా కులానికి పేదకాదు. నీనాలుక తెగకొట్టాను. నీలాంటి నీచులు సంఘంలో ఉండకూడదు." ఆవేశంతో ఏంచేస్తున్నానో నాకే తెలియదు. ఒకే దెబ్బ! నేలకొరిగాడు. నాపగ చల్లారింది! అతనిలోకాన్ని వదిలిపోయాడు! ప్రతిఫలంగా ఏడేండ్లు జైలుశిక్షపడింది. ఏడేళ్లు ఏడుయుగాలుగా గడచింది.

నేను విడుదలయ్యాను. నాభార్య యెక్కడుందో...! ఏమో! అతి, గతి తెలియదు. ఎక్కడా ఉద్యోగం దొరకలేదు గత్యంతరం లేకపోయింది. రిక్షా త్రొక్కుతున్నాను. ఎన్నోచోట్లు....ఎన్నోప్రదేశాలలో వెతికాను. కనుపించలేదు. నన్ను ఆవరించింది నిరాశ, నిస్పృహ. చివరకు కనుపించింది, ఊహు... కనుపించింది. ఎక్కడ? దొమ్మర గుడెసెలలో ...తీసుకువచ్చాను. ఆమె ఎంతగా విలపించిందో....!

"నాకుదిక్కెవరు? గత్యతరం లేకపోయింది!'' అని కుమిలిపోయింది.

"మానము చెడినభార్య! మాన మర్యాదలను మంటగల్పిన భార్య!! ఎలాస్వీకరించాలి? పవిత్రహృదయంతో స్వీకరించగలనా. లేదు! ఆనాడు అతన్ని హత్య చేసిందెందుకు? భార్య మానం కాపాడుకోవటం కోసంకదూ? జీవితం నన్ను వంచించింది. ఏనాడు ఎవరిజీవితానికి కళంకం రాకుండా యిన్నాళ్లు శిక్ష అనుభవించాడో...ఈనాడు అదేకోరిక కుమలదీసింది. యిన్నాళ్లు పవిత్రమైనది నావస్తువని భ్రమపడ్డానో, ఆవస్తువు పవిత్రమైనది కానప్పుడు యిక నాజీవితమెందుకు?

"గత్యంతరం లేకుంటే చావకూడదు? చస్తే ఒకేబాధ? జైలునుండి విడుదలై, యిన్నాళ్లయినా కనుపించకపోతే ఏంచెయ్యగలిగాను! యింతవికృతమైన జీవితం వెళ్లబుచ్చుతావనుకోలేదు! ఛీ...''అన్నాను.

ఆమెఏడ్చింది! కాని ఆమెకన్నీళ్లు నన్ను శాంతపరచలేకపోయాయి. కొట్టాను, నాకసిదీరా కొట్టాను. ఎంతకొట్టినా, నాకసి తీరదు. ఆమె సొమ్మసిల్లి పోయింది. అయినా నాకా ఉద్రేకంలో తెలిసిందికాదు. ఆమె నుదురు చిదిరి రక్తంచిమ్మింది.

అంతే...ఆగిపోయా! రక్తము!! రక్తము!!! పిచ్చెక్కినట్లయింది. భయమేసింది. దుఃఖం పొర్లుకొచ్చింది. విధి ఎంతగా వంచించిందా అని దుఃఖించాను. మనసు మార్చుకున్నాను. ఆమె త్వరలోనే కోలుకుంది. యిద్దరం, గతాన్ని విస్మరించి సంసారం చేస్తున్నాం! ఆమె గర్భవతి. కాన్పుకావటం కష్టమయింది. మీవద్దకు తీసుకువచ్చాను. బాబు! మీకు పుణ్య ఉంటుంది. నేను పేదవాణ్ని. మీరడిగినంత ఫీజు యివ్వలేను.

డాక్టర్ పురుషోత్తం హృదయాన్ని ఎవరో గునపాలతో గ్రుచ్చి నట్లనిపించింది.

"మీదేఊరు? అన్నాడు.

"తాడికొండ!"

"యిల్లెక్కడ?"

"మెట్లప్రక్క!"

"ఏవీధి?"

"పెద్ద బావివీధి!"

"—యింటి ఎదురుగా?

"ఈమె యిల్లు"!

"ఈమె అక్కయ్యపేరు?

"పద్మ!"

"పద్మ ... ఊ హు హు... గొణిగాడు డాక్టర్.

'డాక్టర్‌గారా?' రామంగొంతులో భయ సంభ్రమాశ్చర్యాలు గుప్పుమన్నాయి.

"నేనూఉన్నా ఆయింట్లో నీకుతెలుసా?" డాక్టర్ అన్నాడు తాపీగా.

లేదు!

"తెలియదు...! నీకు తెలియదు ఆయింట్లో నేను ఉన్నాను. ఆమే...ఈమె! కాదు ఈమె అక్క! ఆమెను నేను ప్రేమించాను. అప్పటికింకా చదువుకుంటున్నాను. మాపెళ్లి అంగీకరించరనే ఉద్దేశంలో పట్టణానికివచ్చాం! ఒకరిని ఉద్యోగం యివ్వమని ఆశ్రయించలేదు. రాత్రులు రిక్షా త్రొక్కుతూ, పగలు చదువుకునేవాణ్ని. ఆమె గర్భవతి! హాస్పటల్‌లో చేరుద్దామని వెళ్ళాను. నొప్పులుపడ్తుంది. డాక్టర్‌గారు, నర్సులు హడావుడిగా తిరుగుతున్నారు. నాకేం అర్థంకాలేదు. ఏమౌతుందోనన్న భయం. డాక్టర్‌గారు బైటకువచ్చారు.

'డాక్టర్!' అన్నాను. ఫీజు యిచ్చుకోలేని నన్ను చూపి పెదవి విరచారు.

కాళ్లమీద పడ్డాను డాక్టర్! నాపద్మని రక్షించండి. ఆమెలేనిదే నేబ్రతకలేను. కాళ్ల మీదపడి కన్నీరు మున్నీరుగా ఏడ్చాను.

'లాభంలేదు!' వెళ్లిపోయాడు.

—నాముందుగా నా పద్మశవం వెళ్లింది.

"పద్మా! అరచాను. హాస్పటల్ మారు మ్రోగింది నేను దిక్కులేని పక్షిని. నాపద్మ నన్ను అన్యాయంచేసింది.

నిజంగా నాకు పిచ్చెకినంత పనైంది. డాక్టర్...! అరచాను. డాక్టర్ పరిగెత్తుకు వచ్చాడు. నర్సులు బిత్తరపోయారు.

డాక్టర్! నువ్వుడాక్టరివా? కాదు! నీకు కావలసింది డబ్బు! డాక్టరంటే దేముడుతో సమానమంటారే? నాపద్మను నాకు దూరం చేసావ్! నీకు నేనేం ద్రోహంచేసాను? నీవు డాక్టరివికాదు. రంగునీళ్లుపోసి పేదప్రజల రక్తాన్నిపీల్చే నరరూప రాక్షసుడివి. నువ్వు నాపద్మను చంపావ్! నిన్ను నేను చంపుతాను. మీదకురికాను.

నా కాళ్లు చేతులు కట్టిపడేశారు. వేయి మని షిలి. జీవం ఉండికూడా లేనిమనిషిని. కాలం కళ్లుమూసుకొని గిరి గిరా తిరిగితే సంవత్సరం గడచిపోయింది. నేను మారాను! డాక్టర్ గారి ఉద్యోగంవల్ల మరల నేను చదివాను.

యిప్పుడు నేను డాక్టర్ని. అయినా జీవితంలో ఓడిపోయిన వ్యక్తిని! డాక్టర్ పురుషోత్తం కనులనీరు తుడుచుకున్నాడు.

"చివరకన్నాడతను—'' అదృష్టవంతుడివి బ్రదర్! అంటూ రామం వీపుతట్టాడు. కారు

యింటి ముందు ఆగింది. యిద్దరూ లోపలకు నడిచారు. ట్రన్...ట్రన్! ఫోను మ్రోగింది.

రిసీవ్ చేశాడు.

"డాక్టర్... 19 వ వార్డు కేసు సీరియస్"

"వస్తున్నా!" ఫోను పెట్టేశాడు.

"బ్రదర్! నువ్వు ఇక్కడే ఉండు వస్తా!"

"నేను వస్తా డాక్టర్!

"సరే!" కారు కదిలింది.

డాక్టర్ పురుషోత్తం హడావుడిగా ఆపరేషన్ థియేటర్‌లోనికి ప్రవేశించాడు. ఆమె ముఖంలోకి చూశాడు. తల దించుకున్నాడు, రామం తలుపుల వద్ద నుంచొని చూస్తున్నాడు అతన్ని చూశాడు. జాలి కలిగింది. అయినా ...ఆశ రగిలింది.

చెయ్యి పట్టుకు చూశాడు. పెట్రోలు అయి పోయిన కారు లాగ నాడి ఆడటం లేదు. వదిలేశాడు. మంచం మీద పడింది. ప్రక్క గదిలో నుండి పాప కెవ్వుమన్న కేక వినపడింది.

—

## * రాధ *

(14 వ పేజి తరువాయి)

రాధ జీవితం చిలవలూ, పలవలూ తొడిగి నిత్యనూతనంగా చిగురిస్తూ వుంటుంది నా జీవితం అంత మోడుగా ఉంటుంది. నా కోసం తాపత్రయ పడటానికి ఎవ్వరూ వుండరు. నేను తాపత్రయ పడటానికి ఎవ్వరూ ఉండరు.

ఆ ఎండల్లో రాధ పెళ్ళని విన్నాను. అంతే! ఆ వూళ్ళో వుండలేక పోయాను.

రాధకు ఎంతదూరం వెళ్ళగలనో అంత దూరం వెళ్ళి పోయాను. ఒడుకు దుడుకు లేకుండా నిత్యావసరాలకు లోటు లేకుండా నా జీవితం మరుపురాని-బాధగా గడచి పోసాగింది. కాని నా జీవితం యిలా నిస్సారంగా ప్రవహించ డానికి కారణం రాధ.

ఆభావన ఈనాటివరకు నానుండి తొలగి పోలేదు. రాధ జీవితమంతా నా ఉసురుతో గడుస్తుంది. తప్పదు.

ఆరాధే!

ట్రైన్ స్పీడు క్రమ క్రమంగా తగ్గసాగింది స్టేషన్ దగ్గరవుతోంది.

రాధ వైపు చూశాను.

'మీరు...'

'మిమ్మల్ని గుర్తించాను' అంది. రాధ.

"ప్రస్తుతం ఎక్కడ వుంటున్నారు?"

"విజయవాడలో"

"ఎక్కడ?"

"మునసబు ఇంట్లోనే"

"వెంకటా్రివ్ ఏంచేస్తున్నాడు?"

"రీడర్‌గా పనిచేస్తున్నాడు"

స్టేషన్‌లో బండి ఆగింది.

"ఎక్కడ?"

"యం. పిలో"

బండిదిగి ప్లాట్ ఫారమ్ మీద నుంచున్నాను. ఎన్నో మాట్లాడాలని అనుకుంటున్నాను. కాని నోరు పెగల్చుకుని ఒక్కమాట కూడా రావడంలేదు.


'మీ వారేం చేస్తుంటారు.?'

రాధ నవ్వింది.

'నాకు పెళ్ళి కాలేదు.' అంది

రైలు కూత కూసి కదిలింది.

రాధను ఆ క్షణంలో ఎన్నో ప్రశ్నలడగాలనిపించింది. కాని అడగలేక పోయాను. అలానే ప్లాట్ ఫారం మీద నిలబడి పోయాను.



## ఓ ప్రభూ!

ఓ ప్రభూ! నీ చూపు
మరలించు నావైపు
ఒకమారు చల్లగా
అమృతంపు జల్లుగా.

నీ కనులు నా కనులు
ఏకమైతే చాలు
నిమిషమున సగమైన
నా కదియె పదివేలు

నీ కనులలో వికచ
నీలోత్పల ద్యుతులు
నాకనుల నానంద
జనితాశ్రు బిందువులు.

నీ కనుల కరుణార్ద్ర
దరహాస చంద్రికలు
నా కనులలో వినయ
సంతోష వీచికలు

నీ కనులలో విశ్వ
సౌందర్య దీధితులు
నా కనుల నెనలేని
పారవశ్యపు తెరలు

నీ కనుల నజ్ఞాత
గంభీర భావాలు
నాకనుల శైశవ
స్నిగ్ధ సంకోచాలు

నీ కనులు నా కనులు
ఏకమయ్యే క్షణము
చీకటులువిడి వెలుగు
విరియబూయును మనము

ఓ ప్రభూ నీచూపు
మరలించు నావైపు
ఒకమారు చల్లగా
అమృతంపు జల్లుగా.

—చందూ